:: " శ్రీమద్భగవద్గీత " - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (24.01.2021)

01. పల్లవి : అరసినన్ను గాచినాతనికి శరణు ।
పరము నిహము నేలే పతికిని శరణు ॥ ॥ అరసినన్ను ॥

02. చరణం : వేదములు దెచ్చినట్టి విభునికి శరణు ।
ఆదిమూలమంటే వచ్చినతనికి శరణు ।
యేదెసా తానైయున్న యీతనికి శరణు ।
శ్రీదేవి మగడైన శ్రీపతికి శరణు ॥ ॥ అరసినన్ను ॥

03. చరణం : అందరికి ప్రాణమైన ఆతనికి శరణు ।
ముందు మూడు మూర్తుల మూర్తికి శరణు ।
దిందుపడి దేవతల దేవునికి శరణు ।
అంది మిన్ను నేలనేకమైనతనికి శరణు ॥ ॥ అరసినన్ను ॥

04. చరణం : తానే చైతన్యమైన దైవానకు శరణు ।
నానా బ్రహ్మాండాల నాథునికి శరణు ।
ఆనుక శ్రీ వేంకటాద్రి యందునుండి వరములు ।
దీనుల కిందరి కిచ్చే దేవునికి శరణు ॥ ॥ అరసినన్ను ॥

- - -